REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 6-3-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 10

## భావతరంగాలు

**** మా రాజకీయ పరిశీలకుడు ****

ఆంధ్ర రాజకీయాలు—సామాన్య పత్రికా చదువరులకు కుతూహలం కలిగించే దశనందు కున్నవి. ఉదయం పత్రిక తెరచే పాఠకుడు, యీరోజు ఏ శాసన సభ్యుడు ఏపార్టీని వీడి ఏ పార్టీలో దూరాడు అని తెలుసుకొనుటకు కుతూహలపడుతున్నాడు. శాసన సభ్యుల రాజకీయపార్టీ అనుబంధాలు అంత స్థిరంగా వున్నవి! ప్రజల దృష్టిలో వీరి ప్రతిష్ఠ ఎంత పలుచనైపోయింది, యిప్పుడు చెప్పలేము.

★

శాసనసభ కాంగ్రెస్ పార్టీలో ఎవ్వరు చేరదలచుకున్నా సుస్వాగతమని, తలుపులు పూర్తిగా తెరచివుంచామని తీర్మానించింది ఆంధ్రశాసనసభ కాంగ్రెస్ పార్టీ. గత మూడేళ్ళలో ఒకటికి పదిసార్లు ప్రవేశం నిరాకరింపబడ్డ 1955 జీవన్మరణ ఎన్నికలలో వెన్నుపోటు పొడిచిన పెద్దమనుష్యులకొరకు యీ ఆహ్వానం వుద్దేశించబడింది. హైకమాండు యీదఫా తలవూపింది. అవకాశం వుండా చూచుకున్నారంటే, అది సంజీవరెడ్డి గారి పదవికి మూడేళ్లభద్రత చేకూర్చేది మాత్రమే. ఆ విషయంలో సంజీవరెడ్డిగారు జాగ్రత్తపడ్డారు. వారి మంత్రాంగానికి మూడేళ్ళపాటు గండమంటూ వుండదు. కాని 1962 ఎన్నికలలో కాంగ్రెస్ భవిష్యత్తును గూర్చి సంజీవరెడ్డిగారుసరే ఆలోచించలేక పోయారు; కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా కండ్లుమూసుకొంటున్నది విచారించవలసి వున్న విషయం. కాంగ్రెస్‌నుండి చీలినవర్గానికి తాముగా అధికారానికి వచ్చేబలం ఏపరిస్థితుల్లోనూ కల్గడం అసంభవమయినా, కాంగ్రెస్‌ను దెబ్బదీసేవరకు అది పూర్తిగా దోహదకారిగా అవుతుంది. అందరూచేరి కడకు కమ్యూనిస్టులకు అప్పగిస్తారా? అగ్రనాయకత్వం అంతనిరుపయోగమైపోయిందా?

★

ఈ రాజకీయాలలో ప్రజాపార్టీ స్థితి మరీ శోచనీయంగా వున్నది. మహబూబు నగర్ నుండి ఎన్నికైన తమ పార్టీ సభ్యుని ఐక్యకాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదనేది మొన్న గన్నవరం సమావేశంలోకూడా సంజీవరెడ్డి గారిపై ఆ పార్టీచేసిన ఆరోపణలలో ముఖ్యమైనది. తీరా ఆ సభ్యుడు ఆ పార్టీవారికైనా చెప్పకుండా కాంగ్రెస్‌లో చేరడం యింత కాలం అతని ప్రవేశాన్ని ప్రతిఘటించిన సంజీవరెడ్డిగారు గుట్టుచప్పుడుగా చేర్చుకోవడం—ఆ పార్టీకున్న కాస్త ప్రతిష్ఠకూడా కృష్ణలో కలిసిపోయింది.

★



శాపవిమోచనంపొంది మాతృసంస్థలో చేరిన శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు

### తిమ్మారెడ్డిగారు చిక్కుల్లోపడ్డారు

భూసంస్కరణలకు సంబంధించి వ్యవహారం

మంత్రి తిమ్మారెడ్డిగారు చాల తీవ్రమైన వైఖరిని అవలంభిస్తున్నారు. సంస్కరణలను ప్రతిఘటించడమే వరకు పోయింది ఆ తీవ్రత. ఈ విషయం అఖిలభారత కాంగ్రెస్ సంఘ పరిశీలనలో వున్నదంటాడు సాదిక్ అలీ. వీరిపై చర్య ఏమైనా జరుగుతుందేమో తెలియదు. మంత్రానికి తిమ్మారెడ్డిగారు చిక్కుల్లో పడ్డారు. రంగాగారిని అసలు సభ్యుడుగానే లేకుండా తరుముతున్నప్పుడు వీరిని మంత్రిగా వుంచుతారా?

—

## సంజీవరెడ్డిగారి ముఖ్యమంత్రిత్వానికి యీ మూడేళ్లు గండంలేదు

# కానీ ఆంధ్రలో కాంగ్రెస్ భవిష్యత్తే విచారకరాంశం!

డెమొక్రటిక్ పార్టీ అవతరణను రాజకీయ పరిశీలకులు ఒకదృష్టినుండిచూస్తే; అధికారంలోవున్న కాంగ్రెస్ నాయకులు వేరొక దృష్టినుండి పరిశీలిస్తున్నట్లున్నది.

కాంగ్రెస్‌లో కలిగిన చీలికఫలితాన్ని కేవలం నేటి సభ్యాబలంతో [illegible] దృష్టిని సంజీవరెడ్డి ప్రభుత్వం ప్రదర్శిస్తున్నారు. అందువల్లనే తగ్గిపోయిన కాంగ్రెస్ సభ్యుల సంఖ్యను పూరించుటకు పడుతున్న తంటాలు, చూపుతున్న తాపత్రయం, త్రొక్కుతున్న మార్గం కాంగ్రెస్ ఐక్యతను వాంఛించే వారికి ఆశ్చర్యం కల్గిస్తున్నవి. ఇందుకు 'అగ్ర' నాయకుల పరోక్షసహకారం లభించడం మరింతగా బాధిస్తున్నది.

కొరకు కాచుకొనివుండిన యీ సోషలిస్టులలో దాని నాయకుడు శ్రీ రామకృష్ణరాజు గారితో కలసి సగంమంది (8 మంది) శుభలగ్నంజూచి కాంగ్రెస్ పార్టీలో ప్రవేశించారు. ముగ్గురు సోషలిస్టులు, యిద్దరు స్వతంత్రులు, ఒక ప్రజా పార్టీ సభ్యుడుకూడా కాంగ్రెస్‌లో కాలుబెట్టారు. దీనితో 187 వుండిన కాంగ్రెస్ సంఖ్య 201 కి పెరిగింది.

ఈ మార్పులతర్వాత ఆంధ్రశాసనసభలో పార్టీల బలాబలాలు—

| | | |
|---|---|---|
| కాంగ్రెస్ | — | 201 |
| కమ్యూనిస్టులు | — | 37 |
| డెమొక్రటిక్ పార్టీ | — | 29 |
| సోషలిస్టులు | — | 13 |
| సోషలిస్టులు | — | 5 |
| వావిలాల గోపాల కృష్ణయ్య స్వతంత్రులు | | 5 |
| ప్రజాపార్టీ | — | 3 |
| ఎటూ చెందని స్వతంత్రులు | — | 6 |
| నామినేటెడ్ సభ్యుడు— | | 1 |

శాసనసభ్యుల మొత్తం సంఖ్య 302. ఇందులో స్పీకరు, ఖాళీగావున్న బందరు స్థానం పోతే, నికరంగా 300 తే అవుతారు.

సంజీవరెడ్డి, సత్యనారాయణరాజు ప్రభృతుల కృషిఅంతా హైకమాండుకు ఆంధ్రలో కాంగ్రెస్‌బలం ఏమాత్రం తగ్గలేదని నమ్మింపజేయడం తప్పవేరుగాదు. ఆ ప్రయత్నంలో వారు విజయమైనారనేది పార్టీ ఆఫీ హైదరాబాదు ప్రకటన స్పష్టంచేస్తున్నది.

కాంగ్రెస్ పార్టీసంఖ్య యీ నాడు తగ్గి

### రంగాగారికి మిగిలివున్న ప్రశ్న

పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిత్వానికి ఆచార్య రంగా గారిచ్చిన రాజీనామాను, కడపట, బెల్గాం వుపన్యాసంతోగూడా, ఆమోదించబడింది. అసలు సభ్యత్వం విషయంగూడా వుంచడమా, వూడదీయడమా అనేది ఆలోచిస్తారట.

ఇక రంగాగారికి కాంగ్రెస్‌నుండి వైదొలగడమా? లేక వారుగాపంపితే పోవడమా? అనేదొక్కటే మిగిలి వున్న ప్రశ్న.

మలబద్ధకము మిమ్ము క్రుంగదీయు చున్నదా!

## ఆరోగ్య లేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము' సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి, రక్తవృద్ధిపరచుచు మెదడును దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. కడుపునొప్పులు, కీళ్లనొప్పులు మలేరియాచలిజ్వరాలకు దివ్యౌషధం-రుచి సువాసన కలిగియుండును.

ప్రతియింట నుండదగిన సంజీవిని!

20 తులముల డబ్బీ 2-0-0 * శాంపిల్ డబ్బీ 0-6-0

అన్ని మందుల షాపులలో దొరకును.

బాబిలాన్‌ఫార్మసి, సుబేదారుపేట - నెల్లూరు

# హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

# ప్రణాళిక కేటాయింపులో సగంకూడా ఖర్చు పెట్టలేని పట్టాభిరామారావుగారి విద్యాశాఖ!

ఆంధ్రదేశంలో విద్యాబోధన సమస్యపట్ల ప్రభుత్వం అవలంబించ వలసినంత శ్రద్ధ వహించడంలేదని చెప్పడానికీ, అసలు విద్యాశాఖ నిర్వహణకూడా సమర్థవంతంగా కొనసాగలేదనడానికీ, కాసు బ్రహ్మానందరెడ్డి గారు ప్రవేశపెట్టిన 1959–60 సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనలు ఎంతో తోడ్పడ్తాయి. అలాగే ఈ మధ్యనే బయటపడిన యస్. యస్. యల్. సి. పరీక్షల విచారణ సంఘ నివేదిక కూడా ఇలాంటి భావనకు దోహదం చేస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికక్రింద ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యాప్తికోసం మొత్తం 1287.65లక్షల రూపాయలు కేటాయించారు. ఈ ప్రణాళిక క్రింద మన రాష్ట్రంలో మొత్తం 175 కోట్లు ఖర్చుకావాలి. అంటే ఎనిమిది శాతంకంటే తక్కువ విద్యావ్యాప్తి కోసం కేటాయించారు. అంటే విద్యాభివృద్ధి కూడా దేశ పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రధానమైనదని ఇంకా మనం అంగీకరించలేదన్న మాట. అయినప్పటికీ గత మూడు సంవత్సరాల నుంచి విద్యాశాఖ చేస్తున్న ఖర్చుచూస్తే ప్రణాళిక కాలం ముగిసేనాటికీ— 1960–61 నాటికి ఈ కాస్త కేటాయింపుకూడా ఖర్చు అయేటట్టు కనపడడంలేదు. 1956–57 లో 29.59 లక్షలు, 1957–58లో 119.57లక్షలు, 1958–59 లో 172.47 లక్షలు వినియోగమయాయి. కొత్త సంవత్సరానికి (1959–60కి) రూ. 296.93 లక్షలు కేటాయించారు. కొత్త సంవత్సరంలో ప్రత్యేకించిన మొత్తమంతా ఖర్చుచేస్తారని భావించినా ఈ నాలుగు సంవత్సరాలలో విద్యావ్యాప్తికోసం మొత్తం రూ. 618.56 లక్షలు మాత్రమే ఖర్చుఅవుతాయి. అంటే ప్రణాళిక అయిదు సంవత్సరాలలో నాల్గవ సంవత్సరాంతానికి ఐదు సంవత్సరాలకోసం నిర్ణయించిన ఖర్చులలో సగంకూడా ఖర్చుకాదన్నమాట. చివరి సంవత్సరంలో మిగతా 6 కోట్లను మించిన ఖర్చును ప్రభుత్వం చేయగలగడం అసాధ్యమని వేరే చెప్పనక్కరలేదు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (1958-59) లో ప్రభుత్వంక్రింద సెకండరీ పాఠశాలలకోసం బడ్జెటు అంచనాలలో రూ. 1,26,16,000 కేటాయించారు. కాని సవరింపు అంచనాల ప్రకారం రూ. 1,05,60,000 మాత్రమే వ్యయమయాయి. అంటే ఈ పద్దుక్రింద తరుగు రూ. 20,46,000 అన్నమాట. పబ్లిక్‌స్కూళ్ళకోసం రూ. 15,00,000 కేటాయించారు. కాని ఖర్చు రూ. 5,00,000 మాత్రమే పెట్టారు. కాలేజి ఉన్నత విద్యాలయాలకోసం ప్రత్యేకించిన నిధిలో ఏడు లక్షలకుపైగా తక్కువఖర్చుచేశారు. పైగా క్రొత్త సంవత్సరానికి నిరుటికన్న 7 లక్షలు తక్కువ కేటాయించారు. అంటే వచ్చే సంవత్సరం ఈ రంగంలో హెచ్చు అభివృద్ధిని మనం ఆశించడానికి వీలులేదు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకోసం బడ్జెటుఅంచనాల్లో రూ. 2,61,12,500 కేటాయిస్తే, సవరింపు అంచనాల ప్రకారం ఖర్చు రూ. 2,29,26,400 మాత్రమే. అంటే దాదాపు 32 లక్షలు తక్కువ ఖర్చుపెడుతున్నారు. కళాశాలలకోసం కేటాయించిన సొమ్ములోకూడా లక్షరూపాయలు తక్కువ వెచ్చిస్తున్నారు. విద్యావంతులలో నిరుద్యోగం తగ్గించేటందుకు ఈ సంవత్సరం రూ. 21,91,100 ఖర్చుచేస్తున్నారుకాని వచ్చే సంవత్సరానికి రూ. 11,84,000 మాత్రమే కేటాయించారు.

ప్రతి సంవత్సరం కొత్త ఇంజనీరింగు కళాశాలలు, వైద్యకళాశాలలు అక్కడక్కడ రాష్ట్రంలో వెలుస్తున్నమాట నిజమేకాని అసలు విద్యావిధానానికి పునాది అనదగిన ఎలిమెంటరీ, సెకండరీ స్థాయిలలో విద్యాబోధనాస్థితి, పాఠశాలల నిర్వహణా సామర్థ్యం ఏటాఏటా దిగజారుతున్నదేకాని హెచ్చుతున్న సూచనలు కనపడడంలేదు. ఇందుకోసం, ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షల్లో ఉత్తీర్ణులవుతున్న వారిసంఖ్య తగ్గుతున్నందుకు కారణాలను అన్వేషించేటందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని వేయవలసి రావడమే తార్కాణం.

ఈ సంఘనివేదిక పత్రికలలో దాగా ప్రచారమైంది కనుక ఇక్కడ [illegible] అందులోని

—తరువాత 12 వ పేజీలో

## తన సర్వస్వం విద్యావ్యాప్తికి దానంజేసిన త్యాగి!

ఘరేంద అను జాతీయ విస్తరణ బ్లాకులోచేరిన బల్లక్ గ్రామస్థుడు, శతవృద్ధు రాంశరణ్ అను అతను తన యావదాస్తిని విద్యావ్యాప్తికొరకు దానంజేసి చరితార్థుడయ్యాడు, అతనికి అయిదు యిండ్లు, 48 ఎకరాల భూమి, 25 వేల రూపాయల ధనం వున్నదట.

స్వయంశక్తిని, దేశ పునర్నిర్మాణ సక్తిని వుత్తేజింపజేసే జాతీయ విస్తరణ పథక ఆశయ పరోక్షఫలితం యీ అనుపమ త్యాగమంటే అతిశయోక్తి కాదేమో!

# లఘు విమర్శలు:

## చైనా ధాన్యం వుత్పత్తి

ప్రముఖ పత్రికా రచయిత, రాజ్యసభ సభ్యుడు అయిన శ్రీ బి. శివరావు – చైనా ధాన్యం వుత్పత్తికి సంబంధించి – కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబురావ్ దేశముఖ్ గారి ప్రచారాన్ని రాజ్యసభలో నిశితంగా విమర్శించారు. తాను స్వయంగా చూడకుండా, తన నిపుణులచేత పరిశీలన చేయించకుండా, అతిశయోక్తులతోకూడిన యిలాంటి కమ్యూనిస్టు ప్రచారాలను నమ్మి సమర్థించడం తప్పు అని కేంద్రమంత్రిచేతనే చెప్పించారు. కమ్యూనిస్టుల బదులు మన కాంగ్రెస్ మంత్రులే వారికి ప్రచారం చేసిపెట్టే శోచనీయమైనస్థితి మనకు కలుగడం మన దురదృష్టం.

చైనాలో ఎకరాకు 360 టన్నుల ధాన్యం పండినదంటే, "వరివృక్షాలు ఎట్లావుంటాయి" అని ప్రశ్నించేవారు తప్ప, ఎవ్వరూ నమ్మలేరు. కమ్యూనిస్టులు చెప్తేనేగాదు, కాంగ్రెస్ మంత్రులు ప్రకటించినా విశ్వసించినవారులేరు. 360 టన్నులంటే; ఒక ఎకరా విస్తీర్ణంలో ధాన్యాన్ని పరిస్తే దాదాపు ఆరు అంగుళాల ఎత్తువుంటవని అంచనావేశారు. పైరు బాగ ఎదిగితేనే స్వల్పగాలికి కూడా నిలువలేని వరి; మామూలు పంటకే నిల్చివుండలేని వరి; 360 టన్నుల పంటకు నిలువగలిగి వుంటుందా? ఇది నమ్మటకు సాధ్యమా?

ఎద్దు ఈనిందంటే గాటకట్టివేయమనడం గాకుండా; వ్యవసాయంలో ప్రత్యక్ష అనుభవంగల రైతులను, వ్యవసాయ నిపుణులను పంపి పరిశీలింపజేసి, వారి అనుభవాలను ప్రకటింపజేయడం అవసరంగా వుంటుంది.

## మద్రాసు ముందంజ

క్రొత్త బడ్జెటంటే ఏదో ఒక వర్గానికైన వుత్సాహాన్నికల్గించే చిన్నవిషయం ఒకటుండాలి. ఇదివరలో బడ్జెటువస్తుందంటే ఎంతో ఆసక్తిచూపేవారు. ప్రణాళికల ధర్మమో, పాలకుల పుణ్యమో గాని బడ్జెటులలో క్రొత్తదనం వుండడంలేదు. ఈఏటి ఆంధ్ర బడ్జెటు అటువంటిదే.

మద్రాసుబడ్జెటు వారు పొందుతున్న శీఘ్రగతి అభివృద్ధికి అద్దంవంటిది. ఆంధ్ర విడిపడినప్పుడు ఆరాష్ట్ర ఆదాయం 43 కోట్లయితే, నేడు 73 కోట్లు. అయిదేళ్ళలో 30 కోట్ల ఆదాయం పెరిగింది. ఈ విధంగా మన దేశంలో ఎన్ని రాష్ట్రాల ఆదాయం పెరిగి వుంటుందో సందేహమే.

ఇర్రిగేషన్ విషయంలో జరుగవలసిన అభివృద్ధి యిక ఆ రాష్ట్రంలోలేదు. వాళ్ళశక్తి యుక్తులన్నీ పరిశ్రమల పెంపకంపై కేంద్రీకరిస్తున్నారు. కేంద్రం చల్లనిచూపు వారిపట్ల వున్నది. ఏటా నూరు క్రొత్త ఫ్యాక్టరీలు; పదివేలమంది పారిశ్రామిక కార్మికులు పెరుగుతున్నారంటే–పారిశ్రామికంగా వారి అభివృద్ధి ఎంతగావుందేది వూహించుకోవచ్చు. దక్షిణ భారతదేశమంటే మద్రాసు క్రిందనే పరిగణిస్తుంది లోకం. తమిళ నాయకులు కార్యసాధకులు. అందువల్లనే పెరంబూరు రైలుపెట్టెల ఫ్యాక్టరీమొదలు; నిన్న

—తరువాత 12.వ పేజీలో

ఇది మీకు మంచి తరుణము

★ ★ ★ ★

* మీ గృహము రిపేరు చేసికొనుటకు
* మీ కర్మాగారములు నిర్మించుకొనుటకు - రిపేరుచేసికొనుటకు
* మీరు క్రొత్తయిల్లు నిర్మించుకొనుటకు

ఎ. సి. సి. సిమెంటు

మీకు కావలసినంత యీ క్రిందివారివద్ద దొరకగలదు:

వాకిచర్ల వీరయ్యా శ్రేష్ఠి

ఎ. సి. సి. సిమెంటు స్టాకిస్టు,

* * * *

బజారువీధి–గూడూరు ★ కొనిపాలెం–బుచ్చి.

